## కుష్ఠురోగులకు ఫిజియోథెరపీ తప్పనిసరి

విశాలాంధ్ర - వల్లూరు : కుష్ట వ్యాధితో అంగ వైకల్యం కలిగిన వారు తప్పనిసరిగా ఫిజియో థెరపీ చేయించుకోవాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ భరత్, ఫిజియోథెరపీ డాక్టర్ విక్టర్ మనోహర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని కడప జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదరవల్లి ఆదేశాల మేరకు వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీప్రసన్న ,డాక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో కుష్టి వ్యాధితో అంగవైకల్యం కలిగిన వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైక ల్యం కలిగిన వారు రోజు కాళ్లు చేతులు నీళ్లతో నానబెట్టి వాటిని శుభ్రపరుచుకోవాలని అనంత మర్దన చేసుకోవాలని సూచించారు. గాయాలు ఉన్నవారు వాటిని శుభ్రపరిచి పూతమందు వాడాలని సూచిం చారు. టిబి, క్షయ కార్యక్రమంపై సర్వే నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఆశా కార్యకర్తలు 10 ఇండ్లను సర్వే నిర్వహించి కుష్టి వ్యాధి క్షయ వ్యాధిపై సర్వే నిర్వహించి నివేదికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఎంఓ నాగన్న, డిపిఎంఓ వీరభద్రయ్య, సిహెచ్ఓ వేణుగోపాల్, పీహెచ్ఎన్ నిర్మల, సూపర్వైజర్ మమత, స్టాఫ్ నర్స్, ఉమా, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎగువభద్ర ఏర్పాటుతో శ్రీశైలం ప్రాజెక్టునకు ముప్పు: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: కర్నాటకలో ఎగువభద్ర ప్రాజెక్టు ఏర్పాటైతే శ్రీశైలం ప్రాజెక్టును ముప్పు పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించారు. అక్కడి నీటి లభ్యత తదితర అంశా లను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుంగభద్ర నది సీమ ప్రాంత వాసులకు జీవనాడి అన్నారు. తుంగభద్రలో ఏడాదికి 416 టీఎమ్‌సీల నికర జలాలు ఉంటాయని బచావ్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకటించిందన్నారు. ఇందులో 290టీఎమ్‌సీల జలాలు కర్నాటక రాష్ట్రానికి 126టీఎమ్‌సీ నీరు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిం దన్నారు.కర్నాటక రాష్ట్రానికి తనకు కేటాయించిన 290టీఎమ్‌సీలను ఇప్పటికే పూర్తిస్థాయిలో వినియోగించుకుంటోం దన్నారు. ఈ ఏడాది కర్నాటకలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలల్లో రాజకీయ లబ్ది కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 2023-24 బడ్జెట్‌లో రూ.5300కోట్లు కేటాయించిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సీమలోని ప్రాజెక్టులలో చుక్కనీరు ఉండ దన్నారు. రాయలసీమకు ఇంత పెద్ద ఎత్తున అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రి జగన్ నోరుమెదపకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సుప్రీమ్ కోర్టులో స్పెషల్‌లీవు పిటిషన్ వేసి సమర్థ వాదనలు వినిపించి ఎగువభద్ర ప్రాజెక్టు నిర్మాణాలను నిలుపుల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే జగన్ రాయలసీమ ద్రోహిగా చరిత్ర హీనుడిగా నిలిచిపోతారని తెలిపారు. దీంతో రాబోవు ఎన్నికలల్లో సీమ ప్రజలు వైసీపీని చిత్తుచిత్తుగా ఓడిస్తారని వెల్లడించారు.

## సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారునికి అందిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: పార్టీలకు అతీతంగానే అర్హులైన ప్రతి లబ్దిదారుని కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విశయంలో ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ప్రతి ఒక్కరికి పథకాలు అందించాలన్న ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలు అందించాలనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్ర పరిధిలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం-1లో కొత్తూరు, పాతూరు, వీరభద్రాపురం, కందిమల్లాయిపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు గ్రామాలు కూడ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని, గ్రామాలలో త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వంటి కార్యక్రమాలు కూడ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఎక్కడే కాని సమస్యలు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరయ్యతో పాటు రెవెన్యూ అధికారులు, ఎంపీడీఓ వెంగముని రెడ్డి, స్థానిక సర్పంచ్ రామయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులతో పాటు వైకాపా నాయకులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## 14న జీ తెలుగులో సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుంది. ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్ని తప్పక చూడండి, మీ జీ తెలుగులో!. ఎనర్జిటిక్ యాంకర్ ప్రదీప్ పంచ్లు, ముచ్చటైన ముగ్గురు జడ్జిల కామెంట్స్తో ఈ ఫినాలే ఎపిసోడ్ వినోదం పంచనుంది. ఈ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్లో విజేత ఎవరో ప్రకటించేందుకు ప్రముఖ సంగీత దర్శకుడు మెలొడీ బ్రహ్మ మణిశర్మ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. అంతేకాదు ఈ సంగీత ప్రయాణ చివరి అంకంలో 'అన్నీ మంచి శకునములే', 'ఉగ్రం' చిత్రబృందాలు కూడా పాల్గొని కంటెస్టెంట్స్ ని ఉత్సాహపరిచాయి. ఈ ఎపిసోడ్లో కామెడీ హీరో అల్లరి నరేష్ 'ఇంకీ పింకీ పాంకీ..' పాటపాడి నవ్వులు పూయించారు. హృదయాలను హత్తుకునే పాటలతో సాగే ఈ సంగ్రామంలో నెగ్గి విజేతగా నిలిచిన సరిగమప ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ ను మణిశర్మ ప్రకటిస్తారు.

## కబడ్డీ పోటీల్లో బాలాజీకి బంగారు పతకం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఇటీవల గోవాలో జరుగుతున్న యూత్ గేమ్స్ కౌన్సిల్ ఇండియా ఇంటర్నేషనల్ అండర్ 19 పోటీలో ప్రధానం ప్రథమ స్థానం సాధించిన గుడ్డేల గల బాలాజీకి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఇతని స్వస్థలం చక్రాయపేట మండలం, బోయమ్మ గారి పల్లె గ్రామం ఇటువంటి ఘనత సాధించిన బాలాజీకి తల్లిదండ్రులు, కళాశాల లెక్చరర్లు, ఊరి ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఇటువంటి పథకాలు మరెన్నో సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.

# గ్రామ సమస్యలు పరిష్కరించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న 14సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాల వారీగా సమస్యలు పరిష్కరించాలని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ వీరనారాయణ రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న భూసమస్యలు అధికంగా ఉన్నాయని సమస్యలు పరిష్కరించే విధంగా రెవెన్యూ శాఖ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అసైన్‌మెంట్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి భూమిని చూపించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్యలు, డ్రైనేజి వంటివి లేకుండా చూడాలని జగనన్నా సంపూర్ణ గృహాలు కూడ వేగవంతం చేయాలని ప్రస్తుతం 964గృహాలు మంజూరు కావడంతో 326మాత్రమే పూర్తి అయ్యాయని మిగతావి కూడ వేగవంతం చేయాలని రాబోయే ఉగాది నాటికి గృహాలు పూర్తిచేసి లబ్ధిదారులతో గృహమహోత్సవ కార్యక్రమం చేపట్టేవిధంగా చూడాలని పేర్కొన్నారు. కాలనీలకు వసతులు కల్పించాలని సీసీరోడ్లు, త్రాగునీటి సమస్యలు, వీధి దీపాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావాల్సిన రైతుభరోసా కేంద్రంలో రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగుమందులు అందించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయ్యాయని రైతులకు పచిరొట్టి ద్వారా సబ్సిడీతో మినుములు, జెనుములు, పిల్ల పెసర వంటివి రైతులకు అందుబాటులో ఉంచామని, వీటిని రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులు తీసుకోవచ్చని అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువులతో పాటు పంట నష్ట పరిహారం రైతుభరోసా, క్రాప్ ఇన్సురెన్స్ చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. జడ్పీటీసీ రామగోవింద రెడ్డి మాట్లాడుతూ సచివాలయం పరిధిలో హెల్త్ క్లీనిక్‌తో పాటు గ్రామాలలోకి వైద్యాధికారులు పర్యటించి ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమే అన్నారు. విద్య, వైద్యంకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. నాడు-నేడు పనుల ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రాబోయే విద్యాసంవత్సరానికి జేవీకే కిట్లను విద్యార్థులకు పంపిణికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మన మండలంలో 4042మంది విద్యార్థులకు జగనన్నా విద్యాకానుక కిట్లను పంపిణికి సిద్ధంగా ఉన్నాయన్నారు. 8వ తరగతి చదువుతున్న 496మంది విద్యార్థులకు ట్యాబులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటికకు దారి కూడ లేకపోవడం రోజురోజుకు ఆక్రమణలు జరుగుతున్నాయని తెలపడంతో తహసీల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ స్మశాణవాటిక స్థలంపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆక్రమణలకు గురికాకుండా చూస్తామన్నారు. సమస్యలపైన టీడీపీ సర్పంచ్: సమస్యలను పరిష్కరించే విశయంలో అధికారులు విఫలం అయ్యారని మల్లెపల్లె పంచాయతీలో త్రాగునీటి సమస్యలపై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరించలేదని మల్లెపల్లె టీడీపీ సర్పంచ్ భర్త చిలమల నారాయణయాదవ్ సమస్యలపైన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మండల వ్యాప్తంగా అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని జగనన్నా కాలనీలో కూడ కనీసం రోడ్డు లేకపోవడం గ్రామాలలో త్రాగునీటి సమస్యలు కూడ ఉన్నాయని అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైన సమస్యలు పరిష్కరించేవిధంగా చూడాలని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్‌యార్డు చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి, ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా వైవియూని తీర్చిదిద్దుతా

### నూతన ఉపకులపతి చింత సుధాకర్‌కు శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని అనతి కాలంలోనే దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థగా తీర్చిదిద్దుతానని యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ స్పష్టం చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య చింత సుధాకర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 9.5 గంటలకు తన కుటుంబ సభ్యులతో విశ్వవిద్యాలయానికి చేరుకున్న నూతన ఉపకుల పతికి విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం అనంతరం ఉదయం 10 గంటలకు ఫైళ్ళపై సంతకం చేసి బాధ్యతలను స్వీకరించారు. యోగివేమన విశ్వవిద్యాలయ డీన్లు ఆచార్య రామ్ ప్రసాద్ రెడ్డి, ఆచార్య ఏజీ దాము, పాలకమండలి సభ్యులు ఆచార్య పుత్తా పద్మ, సుబ్బారెడ్డి, హరి నారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి, ఐటీ సెల్ సంచాలకులు ఆచార్య ఎం.వి. శంకర్ ఐక్యూఏసి సంచాలకులు దా సుబ్రహ్మణ్యం శర్మ, ఆర్ అండ్ డి సంచాలకులు ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్, బొటానికల్ గార్డెన్ బాధ్యులు మధుసూదన్ రెడ్డి, పి అర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వి సుబ్బారెడ్డి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఎల్వి రెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త వెంకట్రామిరెడ్డి, బొటానికల్ గార్డెన్ బాధ్యులు మధుసూదన్ రెడ్డి, ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శివారెడ్డి, సరళ, వేణి సుజాత లు, వివిధ విభాగాల సమన్వయకర్తలు, శాఖధిపతులు, అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, బోధ నేతర సిబ్బంది, అన్ని విభాగాల ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ప్రొద్దుటూరు వై వి యు ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన ఆచార్యులు నాగరాజు, డీన్ రమణయ్య , ఆచార్యులు నూతన ఉపకులపతికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఉప కులపతి ఆచార్య చింత సుధాకర్ మాట్లాడుతూ ఒక అకడమీషియన్ కు యోగి వేమన విశ్వ విద్యాలయం ఉపకులపతిగా బాధ్యతను అప్పజెప్పిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. తన శిష్యుడు ఆచార్య ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డి సహ కారం మరువలేనిది అన్నారు. 2006లో ఏర్పాటైన యోగి వేమన విశ్వవిద్యాలయం ను చాలా దగ్గరగా పరిశీలించానని, పలు సందర్భాల్లో ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనకు అప్పజెప్పిన బాధ్యతను నిర్వర్తించేందుకు చాయ శక్తులకు కృషి చేస్తానని తెలిపారు.

# జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్ళపల్లె గ్రామంలో నిర్వహించిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్యలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పందిళ్ళ గ్రామంలోని కోతలగుట్టపల్లె, నల్లగుండ్లపల్లె, జె వడ్డెపల్లె, కొక్కంటి వాండ్లపల్లె, శ్రీరాంరం, దొమ్మరపల్లె లలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటా పర్యటించి సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజలతో నేరుగా చర్చించారు. సంక్షేమ పథకాలు చేరలేదని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులతో చర్చించి వెంటనే వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభై ఎనిమిది శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందని అన్నారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొంటున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి ఇంటా మహిళల నుంచి ఆత్మీయ స్వాగతాలు లభిస్తున్నాయి. జగన్ ప్రభుత్వం అందచేస్తున్న పథకాలను వారే ఎంఎల్ఏ కు తెలుపుతూ ఈ పథకాలతో తాము ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మహిళల భద్రత, సంక్షేమం కోసం సీఎం జగన్ కృషిచేయడం అభినంద నీయమని జగనన్న మేలు మరువలేమంటూ సీఎం జగన్ చాలా మంచి వారంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు సమర సింహా రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేంద్రనాధ రెడ్డి, ఎంపిటిసి ఉదయగిరి ఎల్లమ్మ, సర్పంచ్ పసుపుల సుబ్బమ్మ (మహేంద్ర బాబు), జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, తహసిల్దార్ నరసింహులు, ఈ.వో.పి.అర్. డి పట్నాయక్, ఉద్యాన శాఖ అధికారి నాగమణి, ఎం.ఈ.వో.చక్రె నాయక్, హౌసింగ్ ఏ.ఈ. జనార్ధన్, వైఎస్సార్సీపీ నాయకులు మల్ రెడ్డి, నారాయణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, నాసిర్, రెడ్డి కృష్ణ, లక్ష్మి రెడ్డి, పంచాయితీ రాజ్ ఏ.ఈ. సుబ్రమణ్యం, ట్రాన్స్ కో ఏ.ఈ. కృష్ణయ్య, వెలుగు ఏ.పి.ఎం.నిరంజన్, వ్యసాయ అధికారి కిషోర్ నాయక్, ఆర్డబ్ల్యుఎస్ ఏ.ఈ. కిషోర్, ఏ.పి.వో. పెంచలయ్య, నాయకులు గంగిరెడ్డి, విశ్వనాథ, వెంకటరమణ, రమణ, శేఖర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ఇమాంబాషా, కృష్ణ రెడ్డి, రాజారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, భరత్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ వార్డు వాలంటీర్లు, వివిధ శాఖల సిబ్బంది, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రధాన రంగాలన్నీ నాశనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైస్సార్సీపి ప్రభుత్వ పాలనలో ప్రధాన రంగాలన్నీ సర్వనాశనం అయ్యాయని తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైస్సార్సీపి పాలనలో రైతులకు సంబంధించి పంట నష్టపరిహారం చెల్లింపులో, ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీలో గాని ఈ ప్రభుత్వంలో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు ఒక్కసారి ఖరీఫ్‌లో తప్ప, రబీలో ఇంతవరకు ఇన్సూరెన్స్ ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన పథకాలకు పేర్లు మార్చినవేనన్నారు. తెలుగుదేశం పాలనలో 16లక్షల మందికి పీజు రియంబర్స్ మెంట్ పొందారు. ఈ ప్రభుత్వంలో విద్యార్థులు పెరగాలి కానీ 10 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే 5లక్షల మందికి కోత కోసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు పూర్తవ్వాలి

విశాలాంధ్ర-సిద్ధవటం : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి సిఎస్ఓ శ్రీలక్ష్మి ఇంటి నిర్మాణ పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీలో లబ్ధిదారులు నిర్మాణ పనులు మొదలుపెట్టేలా సచివాలయ సిబ్బంది తమకు ఇచ్చిన లక్ష్యాలలోపు పురోగతిని పెంచాలని సిఎస్ఓ సూచించారు. అలాగే సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అటెండెన్స్ వేయాలన్నారు. సిద్ధవటం గ్రామ పంచాయతీలో కొంతమంది బేస్మటం వేసి పనులు మొదలు పెట్టలేదని ఇంకా కొంతమంది అసలు బెస్మటం కూడా వేయలేదని కావున లబ్ధిదారులు త్వరితగతిన పనులు మొదలుపెట్టి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి,తాసిల్దార్ శంకర్రావు, ఎంపీడిఓ ఫణి రాజకుమారి, ఈఓపీఆర్డి పులి రాం సింగ్, ఏపీఎం వెంకటేశు , ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర పెద్ద డ్రామా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 'యువగలం' పేరుతో లోకేష్ చేస్తున్న పాదయాత్ర పెద్ద డ్రామాలా మారిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ఎద్దేవా చేశారు. గురువారం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారా నికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 'జగనన్నకు చెబుదాం' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తమ సమస్యలను ముఖ్య మంత్రికి నేరుగా తెలిపి పరిష్కరించు కోవడానికి ప్రజలకు మంచి అవకాశం కల్పించారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ దీన్ని కూడా ఓర్వలేకపోతున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకా లను వైయస్సార్సీపి కొనసాగించడం లేదని చెప్పడం హాస్యాస్పద మన్నారు. అసలు టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క కార్యక్రమం అయినా చేశారా... అని ఆయన ప్రశ్నించారు. ఎంతసేపు జన్మభూమి కమిటీల పేరుతో నీరు - చెట్టు పనులు చేపట్టి టిడిపి నేతలకు ఉపాధి కల్పిం చారన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే నవరత్నాల పేరుతో పథకాలను ప్రవేశపెట్టిందన్నార. ప్రజాధనాన్ని అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా వారి ఖాతాలోనే జమ చేయడం జరుగుతుం దన్నారు. ఇంత పారదర్శకతగా దేశంలో మరే ప్రభుత్వం పథకాలు అమరపరచలేదని తెలిపారు.పవన్ కళ్యాణ్ ఫుల్ టైం రాజకీయ నాయకుడు కాదని, షూటింగ్ లేని సమయాల్లో ఆయన ప్రజల్లోకి వచ్చి ప్రభుత్వంపై వి విమర్శలు చేస్తుంటారన్నారు.

## కందుల నాని ప్రీమియర్ లీగ్ విజేతకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలో సిఎస్ఐ క్రీడా ప్రాంగణంలో గత నెల ఏప్రిల్ 27వ తేదీన జరిగిన కందుల నాని ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు బహు మతులు ప్రధాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ లీగ్ పోటీల్లో రాజేష్ -11 జట్టుపై కొండా -11 జట్ల మధ్య హోరా హోరీగా జరిగిన ఈ పోటీల్లో కొండా -11 జట్టు విజయం సాధించారు. విజేతగా నిలిచిన ఈ (కొండా - 11) జాట్టుకు ఒక లక్ష రూపాయలు మరియు ట్రోఫీని కందుల నాని గారు అందజేశారు మరియు, రన్నర్స్‌గా నిలిచిన (రాజేష్ లెవెన్) జట్టుకు 50 వేల రూపాయలు మరియు ట్రోఫీని ఏఎంఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత రోహిత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల గ్రూప్ ఎండి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ఆర్గనైజర్స్ గిఫ్టీ పాల్, రెన్ని తదితరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కడప వైసీపీ నాయకులు హాకీ అసోసియే షన్ సెక్రెటరీ సుభాన్‌భాష, కార్పొరేటర్లు షంషీర్, గౌస్ బాషా, చాక్లెట్ అలీ అక్బర్‌లు మర్యాదపూర్వ కలిసి స్పోర్ట్స్‌పై చర్చించడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దాలని మరెన్నో స్పోర్ట్స్‌కు సంబంధించిన జిల్లాకు తీసుకురావాలని స్పోర్ట్స్‌లో కడప జిల్లాను అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## సత్యం దాచినా దాగదు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కేరళ స్టోరీ సినిమాను తమిళనాడు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు నిషేధించడం బుద్ధిమాలిన చర్య అని హిందుత్వ సంస్థల ప్రతినిధులు యు.బాల రంగయ్య, పాలకొలను శ్రీనివాస్ రెడ్డి, పాలగుల్ల జయరాం రెడ్డి, కొండా సుమంత్ రెడ్డి, శెట్టెం చెన్నయ్య, కె.తిరుపతయ్య విలేకరులకు తెలియజేశారు. కేరళ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఇస్లామిక్ మతోన్మాదాన్ని తలకెక్కించుకున్న కొందరు చేసే దురాగతాలు కాశ్మీరు లోయలో జరిగిన సంఘటనలను తలపిస్తున్నాయని వారు అన్నారు. హిందూ సమాజంలో కుల వివక్షత వల్ల కొన్ని వర్గాల ప్రజలు పడిన బాధలను అనేక సినిమాల్లో చూపించారని, కేరళ స్టోరీ సినిమాలోని విషయాలు ఇలాంటివేనని వారన్నారు.

## పేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: స్థానిక ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ సొసైటీ తరపున కొత్తపల్లికు చెందిన కరిమున్ కూతురు పెళ్ళి కోరకు దాతల సహకారంతో రూ. 9,000/- నగదు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షాహుల్ హమీద్ మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న సహకారాన్ని వారితో పంచుకోవడం దేవుని కృప అని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ ముహమ్మద్ అలీ మాట్లాడుతూ సమాజంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి అందరి సహకారం అవసరం అని అన్నారు. కార్యదర్శి సిబతుర్ రహిమాన్ మాట్లాడుతూ అందురూ సహాయం చేసే గుణాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు, ట్రెజరర్ ముహిబల్లా మాట్లాడుతూ సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా మరెన్నో సేవలకు దాతలు ముందుకు రావాలని అన్నారు, ముఖ్య అతిథిగా పాల్గొన్న మౌలానా ఇందాదుల ఖాన్ ఖాస్మి గారు మాట్లాడుతూ సొసైటీ ద్వారా అందించబడుతున్న సేవలు హర్షించదగినవి భవిష్యత్తులో ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని అన్నారు.

# ఆరోగ్యకరమైన ఆహారానికే అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - పులివెందుల రూరల్: ఆరోగ్యకరమైన ఆహారానికే అధిక ప్రాధా న్యతనివ్వా లని స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళా శాల విద్యార్థినిలు పేర్కొన్నారు. పులివెందుల నుంచి నలుగురు విద్యార్థినిలు ఆహారం, వ్యవసాయ విజ్ఞానంపై అధ్యయనం కోసం విదేశాలల్లోని ప్రముఖ వర్సిటలకు వెళ్లి శిక్షణ కూడా విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఇక్కడ నుంచి వెళ్లిన నలుగురు విద్యార్థినిలు వీరిలో దుబాయ్‌కి జ్యోతిర్మయి, అమెరికాకు హేమలత, ఫిన్‌ల్యాండ్‌కు అబ్బర్, జాహ్నవి మలేసియా యూనివర్శిటీకి వెళ్లినట్లు అధ్యాపకులు వెల్లడించారు. వీరి విదేశాలకు వెళ్లి వారికి కేటాయించిన విషయాలపై అధ్యయనం దిగ్విజయంగా పూర్తిచేసుకోవడం పట్ల ప్రొఫెసర్లు ప్రతాప్‌కుమార్‌రెడ్డి, యల్లారెడ్డి, మణి, ఎమ్ఎస్ బేగ్, ఆర్ అరుణ, ఎల్ ఏడుకొండలు హర్షం వ్యక్తంచేస్తూ వారిని అభినందించారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థినిలు అనుభవాలు గురువారం మీడియాకు వివరించారు.

**శిక్షణ ఎంతో ఉపయోగపడింది**

ల్యాబ్‌లో చిన్నమొక్కలను పెంచి వాటిని భూముల ల్లో నాటడం వరకు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై అవగాహన చేసుకున్నాను, ప్లాంటు టిష్యూ కల్చర్ గురించి అనేక విషయాలను నేర్చుకున్నాం. ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడినందుకు సంతోషిస్తున్నారు.

**జాహ్నవి, మలేషియా శిక్షణ విద్యార్థిని**

**వ్యవసాయరంగం వాటి అవకాశాలు:** ఈ శిక్షణ ద్వారా ఒక ఆలోచనను అభివృద్ధి చేయడం, ఒక స్థాపించడం, భారతదేశంలో వ్యవసాయ రంగంలో అవకాశాలు, సవాళ్లు, వివిధ దశల గురించి ఒక అవలోకనాన్ని అందించినందుకు గర్వంగా ఉంది.

**ఎస్ అబ్బర్, ఫిన్‌ల్యాండ్ శిక్షణ విద్యార్థిని**

**ఆరోగ్యకరమైన ఆహారంపై అవగాహన**

శాస్త్రీయ రచనా పద్ధతి గురించి బోధించారు. మలేషి యా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం తయారీపై ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. ఈ అంశంపై తాను కూడా పూర్తిగా అధ్యయనం చేశాను. నా ఈ అధ్యయనానికి అక్కడి విశ్వవిద్యాలయం గురించి మంచి ప్రోత్సాహం లభించింది.

**హేమావతి, అమెరికా శిక్షణ విద్యార్థిని**

**అజోల్లా ఉపయోగంపై అధ్యయనం**

వివిధ సాంకేతిక గ్రీన్‌హౌస్‌లలో పండించిన చెర్రీ,టొమోటో,లపై ప్రయోగాత్మకంగా పరిశోధనలల్లో పాల్గొన్నాను, అజోల్లాను పండించి ఆక్వా చెరువుకు బయో ఎరువుగా ఉపయోగించడం నేర్చుకున్నాము.

**జ్యోతిర్మయి, దుబాయ్ శిక్షణ విద్యార్థిని**

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

## సీఐ, ఎస్ఐలపై హెచ్ఆర్సికి ఫిర్యాదు

### చర్యలు తీసుకోకపోతే ప్రజాపోరాటం : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**విశాలాంధ్ర-కడప రూరల్** : సిపిఐ, సిపిఎం నాయకులపై కడప తాలూకా సిఐ ఉలసయ్య, ఎస్సైలు రామకృష్ణ, తాహిర్ హుస్సేన్‌లపై తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 29న సిపిఐ సిపిఎం చేపట్టిన ప్రచార బేరి కార్యక్రమంలో కడప తాలూకా సిఐ ఉలసయ్య, ఎస్సైలు రామకృష్ణ, తాహిర్ హుస్సేన్‌లు ఉద్యమకారులను కొట్టి, కులం పేరుతో దూషించి, అక్రమంగా అరెస్టు చేసి, కేసులు పెట్టడంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, డీజీపీలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. తాలూకా పోలీసుల తీరుపై ఎన్‌హెచ్ఆర్సి (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్) కు ఫిర్యాదు చేశామన్నారు. త్వరలో ప్రైవేటు కేసు కూడా వేస్తామని వారు పేర్కొన్నారు. తాలూకా సిఐ ఉలసయ్య తన సర్వీసు మొత్తంలో వివాదాలు, ఆరోపణలు ఎదుర్కోవడంతో పాటు ప్రజల పట్ల తన వైఖరి తీవ్ర అభ్యంతర కరమైనదన్నారు. జిల్లాలో భూ మాఫియా, ఇసుక మాఫియా, గంజాయి మాఫియా, ఎర్రచందనం, మట్కా, బెట్టింగు, గ్యాంబ్లింగ్, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా రెచ్చిపోతుంటే అరికట్టాల్సిన పోలీసులు చోద్యం చూస్తున్నారన్నారు. తాలూకా పోలీసులపై జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోకపోతే న్యాయ పోరాటం ఒకవైపు, ప్రజా పోరాటం మరోవైపు చేపట్టి న్యాయస్థానం ముందు దోషులుగా నిలబెట్టేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్, కెసి బాదుల్లా, నాయకులు మైనుద్దీన్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీలగలు కోసం నమోదు చేసుకోవాలి

**విశాలాంధ్ర వల్లూరు** : ఖరీఫ్ పంట కాలంలో వరి సాగు చేసే రైతులందరూ తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో జీలగల కోసం బయోమెట్రిక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ వల్లూరు మండలంకు సంబంధించి 115 క్వింటాలు జీలగలు, పచ్చి రొట్టె ఎరువు మంజూరైనవని తెలిపారు. జి జీలుగలు , పచ్చిరొట్టెరువు కావలసిన రైతులు సంబంధించిన రైతు భరోసా కేంద్రంలో పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకొని వెళ్తే బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్ చేసుకొని జీలుగలు పొందాలన్నారు. 10 కేజీల జీలగలకు ప్రభుత్వం అందించిన ధర 790, సబ్సిడీ పోను రైతులు 395 చెల్లించాలన్నారు.

## నేడు శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల

**విశాలాంధ్ర - కమలాపురం** : స్థానిక చెరుకట్ట వద్ద వెలిసిన శ్రీ వజ్రాల సుంకలమ్మ దేవత తిరణాల నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఓ ప్రకటన తెలియజేస్తూ శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో పూజ పునస్కారాలు ప్రారంభిస్తారన్నారు. తిరుణాల సందర్భంగా శుక్రవారం సేద్యపు ఎద్దులు బండలాగుడు, ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.

## గ్రంథాలయంలో దేశభక్తి గేయాలు

**విశాలాంధ్ర - కమలాపురం** : గ్రంథాలయంలో గురువారం వేసవి శిక్షణ శిబిరాలు నాలుగో రోజు భాగంగా గ్రంథాలయ శాఖ అధికారి ఎస్ నాగాంజలి ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైన్స్ ఉపాధ్యాయుడు దేవిడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రతి పుస్తకము జీవితంలో విలువైనదని విద్యార్థుల దేశనుండే పుస్తకాలపై శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో విజయాలు మీ సొంతం అవుతాయని ఉపాధ్యాయుడు విద్యార్థులకు తెలిపారు. దేశభక్తి గేయాలపై అవగాహన కార్యక్రమానికి విద్యార్థులకు నిర్వహించారు.

## స్మశానానికి దారి ఏర్పాటు: ఎంపీపీ

**విశాలాంధ్ర - చెన్నూరు** : చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో సగ భాగం మంది జాతీయ రహదారి పెట్రోల్ బంకు సమీపంలో పెన్నా నదిలో ఉన్న స్మశాన వాటికలో పూడ్చిపెడతారు. కానీ ఆ స్మశాన వాటికలోకి శవాన్ని తీసుకు వెళ్ళేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికులు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌కు దృష్టికి స్థానికులు తీసుకువెళ్లడం జరిగింది. స్పందించిన ఎంపీపీ పెట్రోల్ బంక్ నుండి స్మశాన వాటికలోకి దారి ఏర్పాటు చేసేందుకు జెసిబితో చదును చేపించారు. తాసిల్దార్ అలీఖాన్‌తో మాట్లాడి సర్వేయర్ సోమశేఖర్‌తో కొలతలు వేయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. దాదాపుగా మూడు లక్షల రూపాయల మేర ఖర్చు పెడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పురాణగాథలపై అవగాహన




**విశాలాంధ్ర-యర్రగుంట్ల** : స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం సమ్మర్ క్యాంపులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు పురాణగాథలపై అవగాహన పెంచే కార్యక్రమం జరిగింది. ఇక్కడి గ్రంథాలయ పాఠకులు జయరాములు పురాణగాథలను చక్కగా వివరించి చెప్పడం జరిగింది. మనదేశ ప్రకృతి, సాంప్రదాయాలు పురాణ కథలను పొందుపరచి జయరాములు విద్యార్థులకు వివరించారు. రికార్డు అసిస్టెంట్ ఎస్.ఉమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంపులో భాగంగా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు.

## గాఢాంధకారంలో చైతన్య పాఠశాల ప్రాంతాలు

**విశాలాంధ్ర-వేంపల్లె:** వేంపల్లె పంచాయతీ పరిధిలోని చైతన్య పాఠశాల సమీపంలోని పలు ప్రాంతాలు గాఢాంధకారంలో ఉన్నాయి. సుమారు ఆరు వీధుల్లో చీకటి అలము కుంది. దాదాపు నాలుగైదు రోజులగా ఈ పరిస్థితి నెలకొనడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధిలైట్లు వెలగని కారణంగా కారుచీకటి అలముకొనడంతో వారి సమస్యలను సంబంధిత అధికారులకు చెప్పినా ప్రయోజనం లేదని, వారు స్పందించకపోవడం తమ దురదృష్టమంటూ ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. విషయం చెబితే ఒకరిపై ఒకరు వేసుకుంటూ సంబంధిత ఉద్యోగులు కాలయాపన చేస్తున్నారంటూ వారు వాపోతున్నారు. ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లని ప్రశ్నించుకుంటే సమాధానమే దొరకని లేదని వారు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్ సొంత ఇలాఖా లో విద్యుత్ అధికారులు స్పందించకపోవడం దారుణమని వారంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి కారుచీకటి నుంచి విముక్తి లభించాలంటే ఇక్కడి వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టి లేదా కొత్తలైట్లు వేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## పేదలపై అదనపు కరెంట్ చార్జీలు మోపడం దారుణం :కాంగ్రెస్

**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్** : కరెంట్ చార్జీలతో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి దాదాపు నాలుగు సంవత్సరాలుగా ట్రూఅప్ చార్జీలనీ, ఎఫ్‌పీపీలనీ కొత్త కొత్త పేర్లతో ప్రజల కష్టాన్ని దోచుకొని వారి నడ్డి విరుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో రోజుకో పేరుతో ఇలా విద్యుత్ ఛార్జీలు పెంచుకుంటూ రాష్ట్రములో కొత్త పరిశ్రమలు పెట్టే వారు అసలు ముందుకు వస్తారా అని ప్రశ్నించారు. రాజన్న రాజ్యం అంటే రోజుకో చార్జీలతో ప్రజలను దోచుకోవడ మేనా అని విమర్శించారు. రైతులకి ఉచిత కరెంటు ఇచ్చి వారికి బారాన్ని తగ్గించిన ప్రభుత్వం మా కాంగ్రెస్ పార్టీనే అన్నారు. మీకు, మీ ప్రభుత్వా నికి రోజులు దగ్గర పడ్డాయి కాబట్టే ఇలా ప్రజలను దోచుకుంటున్నారన్నారు. మీ ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్త శుద్ధి వుంటే పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ లక్షుమయ్య, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలతో బహుళ ప్రయోజనాలు

**విశాలాంధ్ర-పులివెందుల:** గ్రంథాలయాలు బహుళ ప్రయోజనాలు కలిగిస్తాయి. ముఖ్యంగా చదువుకు మిక్కిలి దోహదపడతాయి. అన్ని రంగాలకు సంబంధించిన విజ్ఞాన బాండాగారం లభించడం వల్ల ఇవి అందరికీ ఉపయోగపడతాయి. చాలా కాలం నుంచి గ్రంధాలయాలు ఉన్నాయి. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత మేజర్ గ్రామ పంచాయతీలు, జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలల్లో కూడా గ్రంథాల యాలు వెలిశాయి. అయితే ఏదో కొద్ది మంది మాత్రమే గ్రంథాలయాలకు వెళ్లేవారు. గ్రంథాలయంలో సభ్యత్వం పొందడం అవసరమైన పుస్తకాలు తీసుకుని ఆ పుస్తకాలను పూర్తిగా చదివిన తర్వాత మళ్లీ మరోపుస్తకాలను తెచ్చుకుండేవారు. ఇలా కాలం సాగిన తర్వాత దాదాపు పదేళ్ల నుంచి గ్రంథాలయాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి. విద్యార్థులు, పండితులు, పామరులు, మహిళలు, విజ్ఞానవంతులు, రైతులు గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రంథాలయాలకు డిజిటల్ ఏర్పాటు చేసి మరింత మరింత శోభ తెచ్చిపెట్టాయి. దీంతో గ్రంథాలయాలకు వెళ్లే పాఠకుల సంఖ్య కూడా పెరిగింది. ఎంతో ప్రాచుర్యం పొందిన గ్రంథాలయాలు పాఠకులకు దగ్గరయ్యేందుకు ప్రభుత్వం వేసవి శిబిరాలు ఏర్పాటు చేసింది. నెలరోజులకు పైగా ఈ వేసవి శిబిరాలను నిర్వహిస్తోంది. చిన్ననాట నుంచి గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవడం, తద్వారా మంచి ప్రయోజకులుగా తయారవుతారనేది ప్రభుత్వం లక్ష్యం. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలకు గురువారం సుమారు 37 మంది విద్యార్థులు హాజరయ్యారు. పాఠకులకు సంబంధించిన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు గ్రంథాలయ అధికారి కృష్ణకిశోర్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. గ్రంథాలయ శిబిరాలు పూర్తయ్యే వరకు పాఠకులు సహకరించాలని కృష్ణకిశోర్‌రెడ్డి కోరారు.

## ఎస్‌టీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** మండల కేంద్రంలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ తెలుగుగంగ ఆవరణంలో ఎస్‌టీఎఫ్ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులుగా కె.శ్రీనివాసులు, ప్రధాన కార్య దర్శిగా నాగాఆంజనేయులు మరియు మండల మహిళా అధ్యక్షురాలుగా యు. సుజాతను ఏకగ్రీవంగా ఉపాధ్యాయులు ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడుగా మదన్‌మోహన్ రెడ్డి వ్యవహరించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సి.శ్రీనివాసులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలకు వెళ్లాలని, నాడు-నేడు పనులను పర్యవేక్షించాలని, వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమము, రెమిడియల్ క్లాసులు నిర్వహించడం మొదలైన పనులన్ని చేయమనడం వల్లన విద్యాశాఖను నాక్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి కాలంలో పనిచేసిన దానికి అర్జీ సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్లస్-2 పాఠశాలలకు అర్హత కలిగిన ఉపాధ్యాయులచే పదోన్నతులు కల్పించి జూనియర్ లెక్చరర్‌గా నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్‌టీఎఫ్ యూనియన్ నిరంతర ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం దిశగా పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల తహశీల్దార్‌గా లక్ష్మినారాయణ

**విశాలాంధ్ర-లింగాల:** లింగాల మండల తహశీల్దార్‌గా లక్ష్మినారాయణ గురువారం బాధ్యతలు చేపట్టారు. వేముల మండల తహశీల్దార్‌గా ఉన్న లక్ష్మినారాయణ బదిలీపై లింగాలకు వచ్చారు. అలాగే ఇక్కడ ఇన్‌చార్జి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శేషారెడ్డి వేముల డిప్యూటీ తహశీల్దార్‌గా వేములకు బదిలీపై వెళ్లారు. అలాగే అక్కడ డిప్యూటీ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ త్రిభువనరెడ్డి బదిలీపై లింగాలకు వచ్చారు. రెవెన్యూ విషయాలపై స్పందించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తహశీల్దార్ లక్ష్మినారాయణ ఈ సందర్భంగా వెల్లడించారు.

## వైసీపీ పని అయిపోయింది : పుట్టా

**విశాలాంధ్ర - మైదుకూరు** : మైదుకూరు మండలం, డాన్ ఖాన్ పల్లె పంచాయతీలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు స్థానిక టీడీపీ నాయకుల తో పాటు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.పుట్టా సుధాకర్ యాదవ్ గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. రాష్ట్రంలో వైసీపీ పని అయిపోయిందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. ఇక రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, రాబోవు సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో అధికారంలోకి రావటం ఖాయమన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు,ఇసుక,డీజల్, సిమెంట్ ధరలు ఆకాశానికి అంటాయని,యువత నిరుద్యోగ సమస్య,అభివృద్ధి లేని రాష్ట్రం గా ఈ ప్రభుత్వం నియంత పోకడ గా ఉందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు యం.సుబ్బారాయుడు ( భీమయ్య) తో పాటు,రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి పివిఆర్ బ్యాడ్మింటన్ అరేనా

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్** : కడప నగరంలోని పక్కిరపల్లె నందు శశి, విశ్వనాథ రెడ్డిల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పివిఆర్ బ్యాడ్మింటన్ అరేనా ఇండోర్ స్టేడియంను కడప నగర మేయర్ వైఎస్సార్సీపీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఏపిఎస్ ఆర్టీసి ఛైర్మెన్ మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, ఆర్డీఓ ధర్మచంద్రరెడ్డిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధికి ఇక్కడ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషితో నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ పివిఆర్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులు ఆహ్లాదకంమైన వాతావరణంలో అనుభవజ్ఞులైన కోచ్‌తో బ్యాడ్మింటన్ ఇవ్వబడునున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలలో 5, 6 మంది క్రీడాకారులు ఆటలాడి మంచి పేరు తెచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు , నాయకులు మల్లికార్జున, రామ లక్ష్మణ రెడ్డి, శివ కోటి రెడ్డి, షఫీ అడ్వకేట్స్ శివ శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన రెడ్డి, రాఘవ రెడ్డి, నాయకులు మధు రెడ్డి, జగదీశ్వర రెడ్డి, భార్గవ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, అనిల్, దేవా, రమణ, ఓబుల్ రెడ్డి, డీఎస్డీఓ భాషా, మోహిద్దున్, జిలానీ భాషా, గిరీష్ కుమార్, వివేకానంద, బండారు సాయి, మనుదుర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటి కోసం త్వరలో టెండర్లు: వైస్‌చైర్మన్ బంగారురెడ్డి

**విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద నుండి ఆర్టీసి బస్టాండు వరకు స్మార్ట్ సిటి ఏర్పాటుకోసం త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందని వైస్ చైర్మెన్ బంగారురెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి సూచనలను పాటిస్తూ మున్సిపల్ కౌన్సిల్ పట్టణాభివృద్ధిపై దృష్టి సారించా రన్నారు. ఇప్పటికే ప్రొద్దుటూరు పట్టణం సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటుచేశా మన్నారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వాసవి విగ్రహం నుండి బైపాస్‌రోడ్డు వరకు లైటింగ్ ఏర్పాటుచేశామన్నారు. అలాగే పట్టణంలో అన్ని వార్డులు, అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు విమర్శలు చేసినా వారు చేసే విమర్శలకు పట్టించుకోకుండా అభివృద్ధి పథంలో పయనిస్తున్నామని తెలిపారు. మైదుకూరు రోడ్డు అన్వర్ థియేటర్ వద్ద నుండి ఆర్టీసి బస్టాండు స్మార్ట్‌సిటి ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేశారన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామని, అభివృద్ధి కాంక్షించే వారు టెండర్లలలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, పాతకోట మునిశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభం

**విశాలాంధ్ర-వేంపల్లె:** చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని గండిక్షేత్రంలో గురువారం హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా అనుత్న, విశ్వక్సేన, ఆరాధన, వాసుదేవ పుణ్యాహ వాచనం, రక్షాబంధన ధారణ, వాస్తు హోమం, గోష్టి వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితులు రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట** : భారతదేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు సృష్టించి దేశానికే ఆదర్శమయ్యారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామానికి చెందిన మండలాధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులురెడ్డి తమ్ముడు అయిన విజయకుమార్‌రెడ్డి వివాహానికి విశిష్ట అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, సిద్దవటం ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డిలు వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు బొడ్డే రమణ, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, గంగపేరూరు ఎంపీటీసీ ప్రతినిధి చాపల సుబ్బారెడ్డి, పెన్నపేరూరు మాజీ ఎంపీటీసీ గజ్జల నరసింహారెడ్డి, పెద్దఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్‌రావాలంటే బాబు రావాలి

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట** : ఆంధ్రప్రదేశ్‌కు భారీ పరిశ్రమలు రావాలన్నా జాబ్ రావాలంటే చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని గొల్లపల్లె పంచాయతీ, పెన్నపేరూరు గ్రామ పంచాయతీలలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర టీడీపీ అధిష్టానం నుంచి రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆదేశాల మేరకు మండలంలోని టీడీపీ నాయకులు హాజరయ్యారు. ముందుగా గొల్లపల్లెలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. విద్యుత్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచారని మట్టిమాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియా చేసి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, ఉన్నం కిరణ్‌స్వామి, బూత్ కమిటీ కన్వీనర్ తుమ్మలకుంట ఈశ్వరయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు రామసుబ్బయ్య, గొల్లపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు శెట్టిపల్లె నరసింహులు, ఒంటిమిట్ట మండల బీసీ నాయకులు చింతగింజల సుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు వీరాంజనేయులు రెడ్డి, మండల బీసీ నాయకుడు మినుగు వెంకటరమణ, కొత్తపల్లె ఆంజనేయులు, మండల మైనార్టీ నాయకులు ఎస్.షఫీ, మామిళ్ల కృష్ణయ్య, మోదగల హరిప్రసాద్, శివశంకర్, చంద్రబాబు నాయుడు, ఓబయ్య, టి.శ్రీనివాసులు, కె.నరేష్, లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు,

## గృహ నిర్మాణాలపై ఆర్డీఓ సమీక్ష

**విశాలాంధ్ర-యర్రగుంట్ల** : స్థానిక పురపాలిక పరిధిలోని జగనన్న లేఅవుట్ కాలనీలో నిర్మితమవుతున్న గృహనిర్మాణాలకు సంబం దించి బాధ్యులైన ప్రతి ఒక్కరు లబ్దిదారులను చైతన్యపరచడం ద్వారా ఇళ్ల నిర్మాణాల పూర్తికి కృషి చేయాల్సి ఉందని జమ్మల మడుగు ఆర్డీఓ శ్రీనివాసులు ఉద్బోదించారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో ఆయన అధికారులు, సంబందిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఇక్కడ కొనసాగుతున్న పనులపై అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు తీసుకోవాల్సిన చర్యలపై దిశ నిర్దేశం చేశారు. ముఖ్యంగా సంబందిత లబ్దిదారులలో అవగాహన కల్పించి వారిలో చైతన్యం పెరిగేలా చూడాలన్నారు. తద్వారా ప్రభుత్వ లక్ష్యసాధన సులభతరం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మెరుగైన ఫలితాల కోసం క్షేత్రస్థాయి సిబ్బంది మొదలు పర్యవేక్షణ అధికారుల వరకు శ్రమించడం ద్వారా మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. అంతకుముందు ఆర్డీఓ ఓటర్ల ప్రక్రియకు సంబందించి సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో సూర్య నారాయణరెడ్డి, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో చోరి

### 20తులాలు బంగారు, రూ.1లక్ష నగదు దోపిడి

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ప్రొద్దుటూ రు పట్టణంలోని విజయ నగరం వీధిలో నివాసం ఉంటున్న సుభాషిణి ఇంటిలో బుధవారం రాత్రి దొంగలు పడి 20తులాలు బంగారు, రూ. 1లక్ష నగదు దోచికెళ్లినట్లు స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సుభాషిణి ఆమె కుమార్తె సోమవారం చెన్నైలోని బంధువుల ఇంటికి వెళ్లారు. గురువారం ఉదయం తిరిగి ప్రొద్దుటూరుకు వచ్చారు. ఇంట్లోకి వెల్లి చూడగా బీరువాలోని బట్టలు చిందరవందరగా పడి ఉండటం బీరువాలోని 20తులాల బంగారు, రూ. 1లక్ష నగదు చోరీకి గురి అయినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వచ్చి పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 14న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**విశాలాంధ్ర-కాశినాయన** : కడప జిల్లా అవధూత కాశినాయన మండ లం ఉప్పలూరు గ్రామం నందు వెలసి ఉన్న పురాతన శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి అడిగిన వారి కోరికలు తీర్చే మహి మాన్వితులు జయంతి సందర్భంగా 14వ తేదీ ఆదివారం రాష్ట్రస్థాయిలో బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు గ్రామ సర్పంచ్ ముత్తుముల రాజ నారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి వరకు రుచికరమైన భోజనం సౌకర్యం కలదు. ఎండలు దృష్టిలో ఉంచుకొని వచ్చే భక్తులకు భారీగా చల్లని మజ్జిగ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2 గంటల నుండి సీనియర్ ఎద్దులచే బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. మొదటి బహుమతి 1,00,000 ఒక లక్ష రూపాయలు, రెండో బహుమతి 70,000 డెబ్బై వేలు, మూడవ బహుమతి 40,000 వేలు, నాలుగో బహుమతి 20,000. వేలు, పాల్గొన్న ప్రతి జతకు ప్రైజ్ మనీ ఇవ్వబడును. ఉదయం ఆకు పూజతో మొదలుకొని అనేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నా రు. అలాగే 9 గంటల నుండి నటరాజ చెక్కభజన, శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారిచే చెక్కభజన, కులుకు భజన, గురువులు భజనపుల్లయ్య, ప్రసాదు, శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. రాత్రి 9: గంటలనుండి రామాంజనేయ యుద్ధం (వార్ సీను) 10, గంటలనుండి సత్య హరిచంద్ర పూర్తిగా పౌరాణిక నాటకము కలదు. శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. వివరములకు 9441932390 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## కార్మికుల సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి: ఏఐటీయూసీ



**విశాలాంధ్ర-కొండాపురం:** భవననిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు పునఃప్రారంభించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జూన్ 6వ తేదిన విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణలు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశం నందు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయ్యాక సంక్షేమబోర్డుకు గ్రహణం పట్టిందని, భవననిర్మాణ కార్మికుల జీవితాలను నాశనం చేశారని, 32వేల బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, సంక్షేమబోర్డులె ఉన్న సుమారు 1600కోట్లను ప్రభుత్వం ఇదర అవసరాలకు వాడుకోవ డం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే నూతన ఇసుక పాలసీతో వారికి ఉపాధి లేకుండా చేసి 32కార్మికుల ఆత్మహత్యలకు గల కారణం అయ్యాడని, కార్మికులపైన కక్ష కట్టడం సబబుకాదని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. లేనిఎడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, బహదూర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



## విద్యా కానుక కిట్లను ప్రణాళిక బద్ధంగా సరఫరా: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు నాడు నేడు జగనన్న విద్యా కానుక కిట్లు, స్పందన అర్జీల పరిష్కారం, గ్రామ వార్డు సచివాలయాలు తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ... సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా ముఖ్యంగా అనీమియా నివారణకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని చెప్పారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తెరిచిన వెంటనే జగనన్న విద్యా కానుక కిట్లను ప్రణాళిక బద్ధంగా విద్యార్థులకు పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర-రాజంపేట:** 2023 24 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాజంపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ కే.శ్రీనివాసులు గురువారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11వ తేదీ నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనదని, పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు ఐటీఐ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ ద్వారా అంతర్జాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు తమకు దగ్గరలోని ఐటిఐ కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకొని, వారు ఇచ్చిన ధ్రువపత్రంతో పాటు కౌన్సిలింగ్ కు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోని అభ్యర్థుల వివరాలు మెరిట్ లిస్టులో ఉండబోవని., కాబట్టి తప్పనిసరిగా వెరిఫికేషన్ కూడా చేయించుకోవాలని సూచించారు.

## గొడుగులు వితరణ

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల పక్కన ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ గంపలలో,తోపుడు బండ్లలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్న వారికి గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విలువైన గొడుగులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గాధంశెట్టి సుమన్ కుమార్, సెక్రటరీ తిరునామల సత్యనారాయణ, కోశాధికారి తిరునామల కుమార్, రీజియన్ ఛైర్మన్ పెండ్యాల విజయ్ కుమార్, జోన్ ఛైర్మన్ పొన్నూరు నిరంజన్ బాబు మరియు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గొడుగులు అందజేయడం పట్ల చిన్న చిన్న వ్యాపారస్తులు వాసవి క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వినతి

**విశాలాంధ్ర -సుండుపల్లె :** మండల కేంద్రంలో ప్రయాణికులకు ఏర్పాటు చేయాలని సుందర్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ విశ్వనాథరెడ్డికి వినతిపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్ షెల్టర్ వద్ద మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళ లు, స్కూల్, కాలేజ్ పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడు తున్నారని వెంటనే మరుగుదొడ్ల పనులను చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.యస్ మండల అధ్య క్షుడు మహాదేవ, జనసేన నాయకులు రామ శ్రీనివాసులు లోకేష్, శివశంకర్, రాజా, మహేష్, పాల్గొన్నారు.

## 9 గ్రామాలలో భూ సర్వే పూర్తి

**విశాలాంధ్ర-రామాపురం :** మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలోని 9 గ్రామాలలో భూ రీ సర్వే పూర్తి అయిందని తాసిల్దార్ కే అరవింద్ కిషోర్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గువ్వల చెరువు. నీలకంఠ్ర రావుపేట, సుద్ద మల్ల. సరస్వతి పల్లి. హసనాపురం. చిట్లూరు. బండపల్లి. పొత్తుకూరుపల్లి. కొమ్మరపల్లి. గ్రామాలలో భూ రీ సర్వే జరిగిందన్నారు. ఇంకా జరగవలసిన గ్రామాలు కసిరెడ్డి గారిపల్లి . నల్లగుట్టపల్లి. గోపగుడిపల్లి . రాచపల్లి గ్రామాలలో భూ రీ సర్వే జరగాల్సి ఉందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా భూరీసర్వే త్వరగా పూర్తి చేస్తామన్నారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి:** మండలంలోని లక్కిరెడ్డిపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో దర్గా సమీపంలో నీ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం రాత్రి పిడుగు పడి గంపల నారాయణ 55 అనే వ్యక్తి మృతి చెందిగా సురేంద్ర కు కాలు విరిగినట్లు బంధువులు తెలిపారు మృతుడు నారాయణ సురేంద్రలు ఇద్దరు కలిసి స్కూటర్లు రవీంద్ర నగర్ నుంచి లక్కిరెడ్డిపల్లి లో జరుగుతున్న వివాహ వేడుకలకు వస్తుండగా ఒక్కసారిగా గాలివాన విజృంభించడంతో దిక్కు తోచక స్థితిలో దర్గా సమీపం కు రాగానే గ్యాస్ గోడౌన్ వద్ద పిడుగు పడి పడడంతో నారాయణ అక్కడి కక్కడే మృతి చెందగా సురేంద్రకు కాలు ఇరగడంతో వెంటనే స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్స చేయించారు ఈ విషయం తెలుసుకున్న అగ్నిమా కు సిబ్బంది స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు.

## ఎద్దుల పోటీలో గెలుపొందిన బసవరాజులు

**విశాలాంధ్ర - సుండుపల్లి :** మండలంలోని కమ్మ గుట్టపల్లి జనార్ధన్ రెడ్డికి చెందిన ఎద్దులు మాధవరం దుత్తలూరు పల్లెలో నిర్వహించిన ఎద్దుల పోటీలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నాయి. పోటీకొచ్చిన ఎద్దుల కంటే 12 అడుగుల దూరం ఎక్కువ లాగాయని ఎద్దుల యజమాని జనార్దన్ రెడ్డి తెలిపారు.

## వైభవంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

**విశాలాంధ్ర -రాజంపేట:** మండల కేంద్రంలోని మందరం రాచపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి కుంబాభిషేకం నిర్వహించారు. అంతకుముందుగా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పార్వతి సమేత ఉమామహేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు మంగళహారతు లు మంత్రోచ్చారణాలు మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సంపతి ఉమాపతి గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణమహోత్సవానికి రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున రెడ్డి జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల్ రాయుడు లతోపాటు పార్టీలకు అతీతంగా నాయకులు ప్రముఖులు అధికారులు అనధికారులు, మందరం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలతోపాటు రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి పరవశించారు. కళ్యాణ అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. దీంతో మందిరం రాచపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మందిరం గ్రామపంచాయతీ వైసిపి నాయకులు తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి,వెలగచర్ల గంగిరెడ్డి , అత్తిరాల ఆలయ చైర్మన్ వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి లతోపాటు తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య, డి ఆర్ ఎల్ మనీ, కోవూరు సుబ్రహ్మణ్య నాయుడుతదితరులు పాల్గొన్నారు.

## టమోట ధరల పతనంపై టీడీపీ నిరసన

**విశాలాంధ్ర- మదనపల్లి:** టమోట ధరల పతనంపై టీడీపీ నేతలు గురువారం మార్కెట్ కమిటీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ అధికా ర ప్రతినిధి ఆర్జే వెంకటేష్ , మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష, సీపీఐనాయకుల కృష్ణప్ప మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికలలో కల్లబొల్లి మాటలు చెప్పి ధరల స్థిరీకరణకు మూడు వేల కోట్లు విచ్చిస్తానని నమ్మబలికి గెలిచిన తర్వాత హామీని గాలికి వదిలేసాడని నేను విన్నాను నేను ఉన్నాను అని చెప్పాను టమాటాలను రైతులు రోడ్లమీద పారవేయడం నీకు కనపడలేదా రైతుల గోడు నీకు వినపడలేదా అని నిలదీశారు. మొన్న మొలకలచెరువులో టమాటా రైతు ఆత్మహత్య చేసుకోవడానికి బాధ్యత సీఎందే నన్నారు. ఏ డిపార్ట్మెంట్లకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసి, అధికారులను ఉత్సవ విగ్రహాలుగా తయారు చేశాడని విమర్శించారు. వెంటనే రైతులను ఆదుకోకపోతే వచ్చే ఎన్నిక రైతులంతా తిరుగుబాటు చేసి నిన్ను గద్దె దించడం ఖాయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి బాలు స్వామి శివప్రసాద్ శేషాచలపతి ఎస్ ఏ మస్తాన్ పెద్ద ఎత్తున రైతులు సిపిఐ పార్టీకి చెందిన కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

**విశాలాంధ్ర-నందలూరు ::** మండలంలోని అరవపల్లె క్రీడా మైదానం నందు గురువారం ఓపెన్ టు ఆల్ హార్డ్ టెన్నిస్ బాల్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ టోర్నమెంటుకు ముఖ్య అతిథిగా యువ నాయకులు మేడా విజయశేఖర్ రెడ్డి విచ్చేసి టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో యువత చదువుకు మాత్రమే ప్రాధాన్యత యివ్వడమే కాకుండా క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసమే కాకుండా పోటీతత్వం అలవడుతుందని తెలిపారు. పోటీదారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రతి ఓటమి వెనుక విజయం దాగుందని గుర్తించాలన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మైనార్టీ నాయకుడు షబ్బీర్ అహమ్మద్, మస్తానయ్య, సాంరాజ్, కార్యనిర్వాహకులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, బూదెల ప్రభాకర్, అరిగె మణి పాల్గొన్నారు.

## అమ్మవారి భూమి ఆక్రమణలపై అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :** అనంతపురం గంగమ్మ తల్లి ఆలయ భూములు దేవాలయం చుట్టూ ఉన్న స్థలాలను ఆక్రమిస్తున్న అధికారులు నిర్లక్ష్యం వీడి చుట్టూ ఉన్న స్థలాలు భూములను స్వాధీనం చేసుకొని వారిపై చర్యలు చేపట్టాలని గంగమ్మ తల్లి దేవస్థాన భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకటరామరాజు, చెంచర్ల ఆంజనేయులు, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు ఎస్సార్ ఆంజనేయ రెడ్డి పిహెచ్‌పీ రామాపురం మండల అధ్యక్షుడు ఎంవి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గత తొమ్మిది రోజులుగా లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం చేపడుతున్న రిలే నిరాహార దీక్ష గురువారానికి 10వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగమ్మ దేవస్థానం చుట్టూ ఉన్న ఎండోమెంట్ భూములు ఆటో గురించి అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం చాలా దారుణం అన్నారు. ఎన్ని రోజులైనా భూమి ఆక్రమణలను వెలికి తీసేంతవరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భూములు వెలికి తీయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా టిడిపి తరపున మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ కేశవులు, మద్దిరేవుల టిడిపి నాయకులు దిలీప్ రాజు, ఆంజనేయులు, అన్నమయ్య జిల్లా బిజెపి కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ధ్యానం బాలాజీ యాదవ్, సంఘం సభ్యులు తిరుపతి, శ్రీరాములు, ఈశ్వరయ్య, శంకరప్ప, పివి రమణ, మురికినాటి ఇంద్రసేన, రవి రెడ్డి తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు.

## మిట్స్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్

**విశాలాంధ్ర-మదనపల్లి:** మిట్స్‌లో ఇంజనీరింగ్ విభాగము వారు జాతీయ టెక్నాలజీ దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమము లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ దేశంలోని సాంకేతికతకు కొత్త రూపాన్ని అద్దిన రోజు ఈ దినం అన్నారు. అత్యంత శక్తిగా పిలవబడే, పోక్రాన్ అణు పరీక్షను సమర్ధవంతంగా ప్రయోగిం చిన రోజును భారతీయులు 'జాతీయ టెక్నాలజీ దినోత్సవంగా' జరుపుకుంటారు అని, ప్రస్తుత పరిస్థితులను పరిగణంలోకి తీసుకుంటే టెక్నాలజీ ఏ విధంగా దైనందని జీవితాల్లో భాగమైపోయిందో అర్థమ వుతుంది అన్నారు. జాతీ య టెక్నాలజీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఇంజ నీరు జరుపుకొనే దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ఈ.సి. ఈ విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ పాల్గొన్నారు.

## దొంగల కోసం గాలింపు చర్యలు :సీఐ

**విశాలాంధ్ర - రైల్వేకోడూరు :** నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండల పరిధిలోని 716 నెంబర్ గల కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో 8 మే 2023 సోమవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం ముఖ ద్వారాన్ని పగుల గొట్టి అమ్మవారి సరుడు, తాళిబొట్టు నామాలు 5 నుంచి 6 తులాలు బంగారం,10 వేలు పైగా నగదు చోరీ జరిగిందని ఆలయ ధర్మకర్త గునిపాటి చెన్నరాయుడు ఓబులవారిపల్లి మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కు ఫిర్యాదు చేశారు.చోరీ విషయాన్ని ఎస్ఐ సిఐ ఎస్ విశ్వనాథరెడ్డి దృష్టికి తీసుకుపోయి వివరించారు.సిఐ హుటాహుటీన చోరీ జరిగిన చెన్నకేశవస్వామి ఆలయం వద్ద కు వెళ్లి అన్ని కోణాలలో పరిశీలించారు.నిందుల కోసం సిఐ గాలింపు చర్యలు వేగవంతం చేశారు.పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచారు. అనుమానితులపై నిఘా ఉంచి ప్రత్యేక పోలీసు బృందాలతో ఆరా తీస్తున్నారు. చోరీ కేసు ఛేదించడానికి అడుగడుగునా ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి చోరీ ఘటనలు పునరావృతం కాకుండా సిఐ పకడ్బందీ చర్యలు చేపట్టారు.

## ఎంపీ సొంత నిధులతో బోరు మంజూరు

**విశాలాంధ్ర-పీలేరు:** పీలేరు మండలంలోని కాకులారం పల్లి పంచాయతీలోని ఇందిరమ్మ కాలనీసమీపంలో బిస్మిల్లా ఆటో యూనియన్ డ్రైవర్స్ కాలనీ లో.ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిద్దున్ రెడ్డి సొంత నిధులతో బోరు మంజూరు చేయడం జరిగిందని బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశవల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు బిస్మిల్లా ఆటో యూనియన్ డ్రైవర్స్ కాలనీ లో. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డివెంకట మిథున్ రెడ్డి సొంత నిధులతో సుమారు రూ.3లక్షల50 వేల రూపాయలవ్యయం తో బోరు, మోటార్,పైప్ లైన్ ఏర్పాటు చేశారని తెలిపారు. నూతన బోర్ కు పూజ లు చేసి డ్రిల్లింగ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఆటో కార్మికులకు ఏళ్లవేళలా మా సమస్యలకు పరిష్కారనికి. చొరవ చూపుతూ మా ఆటో యూనియన్ కి అండగా వుంటూన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిఎంపీ మీదున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి లకు బోదేశవల్లి ధన్యవాదమని తెలిపారు. ఈ. కార్యక్రమంలో వైస్సార్సీపీ. రాష్ట్ర కార్యదర్శి.ఏఎస్. హ్యూమయున్,ఆటో యూనియన్ పట్టణ. ఉపాధ్యక్షులు వెంకటేష్. రాజేందర్. సైపుల్ల, కృష్ణ,రఫీ,చోటు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలతో శ్రీ షిరిడిసాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రభంజనం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** యోగి వేమన విశ్వ విద్యాలయం 2023 సంవత్సరానికి సంబంధించి గురువారం విడుదల చేసిన మొదటి, తృతీయ సెమిస్టర్ ఫలితాలలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కి చెందిన శ్రీ షిరిడి సాయి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. ఈ మేరకు కళాశాల కరస్పాండెంట్ వెంకట చలమారెడ్డి ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వెంకట చలమారెడ్డి మాట్లాడుతూ యోగ వేమన విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం సంపాదించి అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినులలో రీమా పదికి పది పాయింట్లు సాధించారని తెలిపారు. అలాగే ఉజ్మా తన్వీర్ 9.74, అఖిల 9.61, జయశ్రీ 9.60, అయిషా 9. 48, ఇమాన్ ఖానం 9.46,జైభా 9.44, కరీనా 9.36, షాయిస్తా తర్మీమ్ 9.36, సానియా 9.24, దీప 9.14, నందిని 9.10, రుహీనా 9.07, సుమయా ఖనమ్ 9.04, పూజిత 9.02 విద్యార్థుల ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో ఉన్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ కళాశాల విద్యార్థులు ప్రతి పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించడం సంతోషంగా వుందన్నారు. విద్యార్థినులు మంచి నైపుణ్యంతో పలితాలు సాధించడంమే కాకుండా కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా విద్యను బోధిస్తున్నామని తెలిపారు. పలితాలు సాధించడం పట్ల అయన విద్యార్థినులను, కళాశాల అధ్యాపక బృందాన్ని అభినందించారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర-రాజంపేట :** స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాల యాధికారి జె.రామనాథరెడ్డి గురువారం కోరారు. ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహిం చబడుతున్న గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరానికి విశేష స్పందన ఉన్నదని, జూన్ 6వ తేదీ వరకు ఈ కార్యక్ర మం నిర్వహించబ డుతుందని.. గ్రంథాలయంలో పుస్తక పఠనం, నిష్ణాతులతో కథలు చెప్పడం, చదివించడం వంటి కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల మేధోశక్తిని పెంపొందిం చేందుకు తల్లిదండ్రులు తమ పిల్లల్ని గ్రంథాలయానికి పంపవలసి నదిగా ప్రోత్సహించాలని సూచించారు. గ్రంథాలయంలో పిల్లలకు కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిం దని, విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయానికి పంపించాలని కోరారు.

## పది వేల మొక్కలతో పీలేరులో హరిత విప్లవం

**విశాలాంధ్ర-పీలేరు:-** పది వేల మొక్కలతో పీలేరులో పచ్చదనాన్ని హరిత విప్లవంల చేయనున్నట్లు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా (యంగ్ స్టార్ )తెలిపారు. బుధవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సదుంలో కలవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రిని పీలేరు పంచాయతీ అభిరుద్ధి మరియు పీలేరు హరిత పచ్చదనాన్ని తయారు చేయడానికి పీలేరు పంచాయతీకి 10,000 మొక్కలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించడం జరిగిందని తెలిపారు.ఆయన సాను కూలంగా స్పందించి తగిన ఏర్పాట్లు చేయాలని డీఎఫ్‌వోను ఆదేశిం చమని తెలిపారు.అలాగే డంపింగ్ యార్డు నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కూడ పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి,మగ్బుల్ బాషా, నాగభూషణం, విక్టరి వెంకట రమణ రెడ్డి,సదుం ఎంపీడీఓ వరప్రసాద్,ఈఓ ప్రసాదరెడ్డి,, శానిటరీ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కుసుమ శేఖర్ రెడ్డి,అభిద్ లు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన గజ్జల శీన్ రెడ్డి

**విశాలాంధ్ర-పీలేరు :** రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డిని కెవి పల్లి మండల వైసీపీ యూత్ కన్వీనర్ గజ్జల శీన్ రెడ్డి కలిశారు. ఈసందర్బంగా ఆయన మాటలాడుతు మండల అభిరుద్ధి గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం పరిశీలకుడు సహదేవ రెడ్డితో కలిసి తిరుపతి లో కలవడం జరిగిందని తెలిపారు.

## జాతీయ లోక్అదాలత్‌పై అవగాహనా కార్యక్రమం

**విశాలాంధ్ర-నందలూరు ::** డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కడప వారి ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ, నందలూరు వారు గురువారం జాతీయ లోక్ అదాలత్ అవగాహన ర్యాలిని చేపట్టారు. ఈ ర్యాలీ స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నుండి పంచాయతీ ఆఫీస్, నాగిరెడ్డిపల్లి వరకు నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీమార్గాన పరిష్కరించుకోవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదురులు హస్తవరం ఆనంద కుమార్, సుబ్బరామయ్య, నూర్ మొహమ్మద్, కోర్టు సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

## పూర్తి అవగాహనతోనే క్షయ వ్యాధిని జయిద్దాం

**విశాలాంధ్ర-జ నందలూరు ::** క్షయ వ్యాధికి వైద్యుల పర్యవేక్షణ లో 6 నెలలు మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల మందుల కు లొంగని మొండి రకం క్షయ వ్యాధిని రాకుండా నివారించవచ్చునని నందలూరు క్షయ వ్యాధి విభాగం వైద్యాధికారిణి డాక్టర్ సృజన తెలిపారు. నందలూరు క్షయ వ్యాధి విభాగం పరిధిలో రాజంపేట పెనగలూరు మరియు నందలూరు మండలాల పరిధిలో 125క్షయ వ్యాధి కేసులు ఉండగా అందులో నాలుగు మొండి రకం క్షయ వ్యాధి కేసులు ఉన్నాయని ఆమె తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తుల ఇంటిలో 6 ఏళ్లలోపు పిల్లలు అందరికీ గల్ల పరీక్ష చేయించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, రాజంపేట క్షయ వ్యాధి చికిత్స సూపర్వైజర్ జయప్రకాష్, టీబి సూపర్వైజర్ శివరాం, ఎం ఎల్ హెచ్ పి ఆరిఫ్ బాబు, ఏఎన్ఎం అంజనమ్మ, నాగమణి ఎం పి హెచ్ ఎ లక్ష్మయ్య, ఆశలు పాల్గొన్నారు.

## పాఠకులు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** చిన్నమండెం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం లో నిర్వహిస్తున్న వేసవి శిబిరాలను విద్యార్థులు పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని చిన్న మండెం శాఖా గ్రంథాల య నిర్వాహకుడు ఆంజనేయ రెడ్డి సూచించారు విద్యార్థులకు పాఠశాలలు సెలవు ఉండడంతో పాటు కాంపిటీషన్ ఎగ్జామ్ ప్రిపేర్ అవుతున్న మరియు ప్రైవేటు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నవారికి ఈ వేసవి శిబిరాలు గొప్ప వరమన్నారు వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు గురువారం స్పోకెన్ ఇంగ్లీష్,గేమ్స్ వంటి వివిధ అంశాలపై విద్యార్థులకు గ్రంథాలయ అధికారి వివరించారు .

# ఎన్నారై టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

### నేడు కువైట్‌లో ఎన్టీఆర్ శతజయంతి మహోత్సవాలు

**విశాలాంధ్ర -రాజంపేట:** తెలుగు జాతి కీర్తిని దశదిశలా వ్యాపింప చేసిన ధీరుడు.. చలనచిత్ర పరిశ్రమలో రారాజు.. విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు.. రాజకీయ దురంధరుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి మహోత్సవాలను, మినీ మహానాడు కార్యక్రమాన్ని కువైట్ నగరంలో కార్మెన్ స్కూల్ ఖైతాన్ వద్ద శుక్రవారం అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని ఎన్నారై టిడిపి కువైట్ ప్రధాన కార్యదర్శి మారోతు మల్లికార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ నుండి పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు,మాజీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ వేమూరి రవికుమార్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సింగారెడ్డి గోవర్ధన్ రెడ్డి, గుడివాడ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి కడప నియోజకవర్గ ఇన్చార్జ్ అమీర్ బాబు, బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు రితేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ నాయకులు జయరాం నాయుడు, రాజంపేట టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాపరాజు,ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధాకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సజ్జ అజయ్,తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మహేందర్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు నవీన్ కుమార్ రెడ్డి లు విచ్చేయడం జరుగుతుందన్నారు. మినీ మహానాడు కార్యక్రమానికి, ఎన్టీఆర్ శతజయంతి మహోత్సవాలకు కువైట్ నగరంలో ఉన్నటువంటి ఎన్నారై టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏపీ నుండి కువైట్ కు విచ్చేసిన రావు వెంకటేశ్వరరావు తో పాటు టిడిపి నాయకులను ఎయిర్ పోర్టు వద్ద మారోతు మల్లికార్జున ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో ఓలేటి రెడ్డయ్య చౌదరి, శ్రీనివాసరాజు, పిడికిటి శ్రీనివాస్, కేశినేని మురళి, పరశురాం, చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చెత్త కుప్పలను తొలగించరా?

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని 4 వార్డు కువైట్ స్ట్రీట్ లో గురువారం ఉదయం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన ఎక్కడ చూసినా చెత్త కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి పాడైపోయిన నాళాలు చిన్నపాటి వర్షానికే కుంటలను తలపించే విధంగా వీధుల లో మురికి నీరు చేరుతా ఉందని దిగు ప్రాంతంలో ఉన్న ఇళ్లల్లోకి మురికి నీరు ఏరులై పారుతున్న ప్రజా ప్రతినిధులు గాని మున్సిపాలిటీ సిబ్బంది కానీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు కానీ మున్సిపాలిటీ కట్టాల్సిన అన్ని పన్నులను పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు ఎందుకు కల్పించలేకపోతున్నారో చెప్పాలన్నారు ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో మొత్తం అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పిన నాయకులకు ప్రజలు తిప్పలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ సిసి రోడ్లు వీధిదీపాలు నీటి సరఫరా అందేలా తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు సిద్దయ్య , రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పేద అమ్మాయి పెళ్లికి రూ. 9 వేలు ఆర్థిక సాయం

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** స్థానిక ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ సొసైటీ తరపున కొత్తపల్లికు చెందిన కరిమున్ కూతురు పెళ్ళి కోరకు దాతల సహకారంతో రూ. 9,000 నగదు ఆర్థిక సహాయం చేశారు. ఆజాద్ ఎడ్యుకేషనల్ అండ్ మైనారిటీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షాహుల్ హమీద్ మాట్లాడుతూ పేదలకు అందిస్తున్న సహకారాన్ని వారితో పంచుకోవడం ఆనందంగా వుందన్నారు. వైస్ ప్రెసిడెంట్ ముహమ్మద్ అలీ మాట్లాడుతూ సమాజంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి అందరి సహకారం అవసరం అని అన్నారు. కార్యదర్శి సిబతుర్ రహిమాన్ మాట్లాడుతూ అందురూ సహాయం చేసే గుణాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు, ట్రెజరర్ ముహిబల్లా మాట్లాడుతూ సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఇంకా మరెన్నో సేవలకు దాతలు ముందుకు రావాలని అన్నారు, ముఖ్య అతిథిగా పాల్గొన్న మౌలానా ఇందాదుల ఖాన్ ఖాస్మి మాట్లాడుతూ సొసైటీ ద్వారా అందించబడుతున్న సేవలు హర్షించదగినవి భవిష్యత్తులో ఇటువంటి సేవ కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని అన్నారు.

## భూ దందాలు మాఫియాలు తప్ప అభివృద్ధి శూన్యం

### - రాయచోటి టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూధందాలు, ఇసుక, మట్టి మాఫియా వంటి పనులు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించలేదని రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలనీ గ్రామంలో ప్రకాష్ నగర్, రోడ్డువారిపల్లె, గొల్లపల్లె, రేగడిగుంటపల్లె, మినమరెడ్డి గారి పల్లె, చెంచు రెడ్డి గారి పల్లి, ఊటుపాలెం, దాసరి వాళ్ళ పల్లె, నగిరి గుండ్రేవారిపల్లె లో ఇంటింటికి తిరిగి వైసిపి అరాచకాలు ప్రజలకు తెలియజేశారు. వైసీపీ అవినీతి అరాచకపాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిత్యావసర సరుకుల డీజల్ పెట్రోల్ ధరలు అమాంతం పెంచి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. సంక్షేమాన్ని గాలికి వదిలి వైసిపి నాయకులు కార్యకర్తలు దోచుకుంటున్నారని దుయ్యపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలఅధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వర్గం రెడ్డి శశిధర్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు తోక వెంకటరమణ, మండల మైనార్టీ నాయకుడు అబ్దుల్ మునా ఫ్, సుబ్బరాజు యాదవ్, కోళ్ల ఫారం సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు వెంకటయ్య సిద్ధారెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర, నూరు ఎకరాల రంగారెడ్డి, మహదేవ్ పల్లె ప్రసన్నకుమార్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు హరి యాదవ్, భాస్కర్ రెడ్డి, భయ్యా రెడ్డి, ఖాదర్ హుస్సేన్, భాస్కర, రఘు, సుబ్బయ్య, మనోహర్ రెడ్డి, నాగేశ్వర్ నాయుడు, గ్రామ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాలు మంజూరు చేసి దళిత కుటుంబానికి న్యాయం చేయాలి: డిహెచ్‌పిఎస్

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న దళిత కుటుంబం పై, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో, మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, చిన్నమండెం మండలం కేసాపురం దళితవాడకు చెందిన ధర్మవరపు పెద్ద గంగయ్య, కేశపురం రెవెన్యూ పొలంలోని సర్వేనెంబర్ 1842 లో 2.5 హెక్టార్ల ప్రభుత్వ భూమిని తయారు చేసుకుని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. అయితే సంవత్సరం క్రితం ఫారెస్ట్ అధికారులు ఈ భూమి మాదని, ఇందులోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని బెదిరించి పెద్ద గంగయ్య పెద్ద కుమారుడు రామకృష్ణను ఫారెస్ట్ అధికారులు మూడు రోజులు పాటు అక్రమంగా తమ కార్యాలయంలో నిర్బంధించడం జరిగిందని తెలిపారు. దళిత కుటుంబం పై ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దౌర్జన్యం విషయమై మండల తాహసిల్దార్ కార్యాలయంలో అనేక మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించని కారణంగా ధర్నా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ఆందోళనకారుల వద్దకు వచ్చిన తహసిల్దార్ కు డి హెచ్ పి ఎస్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించి దళిత కుటుంబం పై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెద్ద గంగయ్య తయారు చేసుకుని సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలా దళిత కుటుంబానికి న్యాయం చేయని పక్షంలో డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడుతామని తహసిల్దార్ హామీ ఇవ్వడంతో

ధర్నా ను విరమించారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పందరయ్య, రెడ్డి సుధాకర్, నాయకులు బాబు, రెడ్డి ప్రసాద్, నరసింహులు, పెద్ద పాలేటి, సాయి లతోపాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం ఆశిద్దాం: డాక్టర్ చంద్రశేఖర్ నాయక్

**విశాలాంధ్ర-పీలేరు:** సమాజ సంక్షేమం దృశ్యా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలనకు బాధ్యత తీసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలియజేశారు.గురువారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పీలేరు మండల మహిళా సమాఖ్య భవనంలో మహిళా సంఘ మిత్రులకు ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం అంశంపై డాక్టర్ చంద్రశేఖర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎయిడ్స్ గురించి ఆందోళన వద్దని,,నిర్మూలనకు మెరుగైన అవగాహన అవసరమని తెలిపారు. ముఖ్యంగా నేడు యువత ఎయిడ్స్ వ్యాధి బారిన బాధపడడం ఆందోళన కలిగించే అంశమని కావున మహమ్మారి నుండి మనల్ని మనం రక్షించుకోవడంలో భాగంగాఎయిడ్స్ ఎలా వస్తుంది? ఎలా రాదు ? అనే ప్రాథమిక అవగాహన నిమిత్తం చర్చ జరగాలని ,హెచ్.ఐ.వి.తో జీవించే కొందరు తమకు వ్యాధి ఉన్నట్లు కూడా తెలియదని, దీర్ఘకాలిక జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, జలుబు మొదలగు సమస్యలున్నా అనుమానించ లని,రక్త పరీక్ష ద్వారా హెచ్.ఐ.వి. నిర్ధారించుకుని వ్యాధినిరోధకశక్తి నిర్వీర్యం కాకుండా మెరుగైన జీవనం కోసం దగ్గర్లోని ప్రభుత్వ వైద్యాధికారి తో ఉచిత చికిత్స మరియు సలహాలు పొందాలని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ఎడ్యుకేటర్, కొండయ్య, పర్యవేక్షకులు, క్రిష్ణయ్య, ఏ.యన్.యం. విజయకుమారి, సి.హెచ్.ఓ.ఆయేషా, వెంకటరత్నం, ఆశా, కార్యకర్తలు వి.ఓ.లీడర్స్, పాల్గొన్నారు.

## జగనన్నని నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుండేది

### - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

**విశాలాంధ్ర-నందలూరు :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జగనన్నకు చెబుదాం అని కాకుండా జగనన్నను నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుండు అని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ అన్నారు. గురువారం నందలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం జగనన్నకు చెబుదాం అనే పదం కాకుండా జగనన్న నిలదీద్దాం అని పెట్టి ఉంటే బాగుంటుందన్నారు. ఎందుకంటే రాష్ట్రంలోని విద్యార్థులు కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని నిలదీయాలని అనుకుంటున్నారని అన్నారు . రాష్ట్రంలో అన్ని వర్గాల విద్యార్థులను దగా చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు 77 జీవో తీసుకొచ్చి పీజీ విద్యను దూరం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని తీసేసి కార్పొరేట్ స్థాయి విద్యను ఎస్సీ విద్యార్థులకు దూరం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అన్నారు. డిగ్రీ విద్యార్థులకు 30 శాతం మంది విద్యార్థులకు చదువును దూరం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అని అన్నారు. ఇన్ని తప్పులు జగన్మోహన్ రెడ్డి చేసి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం పెట్టడమే పెద్ద హాస్యస్పదంగా ఉందన్నారు. స్పందన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ఏదో కొత్త పథకం తీసుకొచ్చినట్లు కేవలం డబ్బులు కాజేయడానికే ఈ పథకం తీసుకొచ్చారని దీనివల్ల రాష్ట్రంలో ఏ ఒక్క ప్రజానీకానికి కూడా లబ్ధి చేకూరదన్నారు గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు యువర్ డయల్ సీఎం అనే కార్యక్రమం ద్వారా ప్రతి సోమవారం దూరదర్శన్ ద్వారా రాష్ట్రంలో ప్రజలతో నేరుగా మాట్లాడిన ఘనత నారా చంద్రబాబునాయుడుదే అన్నారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధికార ప్రతినిధి మొగిలి కాలవ శివ నాయకులు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువు జంక్షన్.. వైజంక్షన్.!

- స్వీయనియంత్రణే ప్రత్యామ్నాయం - బోయినపల్లి జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు
- మితిమీరిన వేగం. నిర్లక్ష్యం.. - తల్లిదండ్రులకు గర్భకోశాన్ని మిగిల్చుతున్న ప్రమాదాలు
- సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు - తీవ్ర ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

**విశాలాంధ్ర -రాజంపేట:** జీవితమంటే లెక్క లేదు.. ప్రాణాలంటే భయం లేదు. ఏమవుతుంది లేనన్న నిర్లక్ష్యం.. చట్టాలపై చిన్న చూపు.. వెరసి ఒళ్ళు తెలియని వేగం.. ఫలితం ప్రాణాలు గాలిలో కలిసిపోవడం! భద్రతా ప్రమాణాలు పాటించాలన్న స్పృహ ఉండదు.. మన వేగం ప్రాణాంతకరం కాకూడదన్న ఆలోచన ఉండదు. ఎన్నో విజయాలను సొంతం చేసుకుని పూలదండలతో అభినందనలు అందుకోవలసిన వయసులో ఫోటోలకు దండలు పడుతున్నాయి. క్షేమంగా ఇంటికి రావాల్సిన వారు స్మశానానికి పయనమవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లి బైపాస్ జాతీయ రహదారిలో ఉన్నటువంటి వై జంక్షన్ అని చెప్పడంలో సందేహం లేదు. రెండు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యారు. గతంలో కూడా ఈ రహదారిపై అత్యధికంగా యువకులే మృత్యువాత పడ్డారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సువిశాలమైన ఈ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అతివేగం.. మద్యం మత్తు.. నిద్రమేమి.. నిర్లక్ష్యం తదితర కారణాలతో జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో ప్రాణాలు కోల్పోతూ గర్భశోకాన్ని మిగులుస్తోంది. జిల్లాలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఫలితంగా అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.మరికొందరు విగత జీవులై పోతున్నారు. జిల్లాలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల్లో స్వయం కృతంతో కొందరు, ఇతరుల నిర్లక్ష్యం, అతివేగం,నిద్రమత్తు వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖరీదైన వాహనాలు రై..రై మంటూ దూసుకెళుతూ.. చివరికి అది ప్రాణాలు మింగేసి గర్భశోకం మిగిలిస్తోంది. ఆరు గంటలు ప్రయాణం చేయాల్సిన దూరాన్ని కేవలం నాలుగు గంటల్లోనే చేరితే వచ్చే లాభం ఏమిటి! మద్యం మత్తులో ఒళ్ళు తెలియని వేగంతో జరిగే అనర్థానికి ఎవరు బాధ్యులు! వేగం ఎక్కడ అవసరం, ఎక్కడ అనవసరం అని విచక్షణ ఉండాలి. ప్రాణం తీసే వేగం, చూసేవారి నరాలు తెగిపోయే వేగం ఎన్నటికీ ప్రమాదకరమే. వేగం.. వెన్నంటి ఉండే శత్రువు.. ఇంకా చెప్పాలంటే వెంటాడే మృత్యువు. వేగం పెరిగిన కొద్దీ మృత్యువుకి దగ్గరవుతున్నట్లే, పగలైనా, రాత్రయినా ఎప్పుడు ప్రాణాంతకమే. వాహనం నడిపే వారికి, వాహనంలో ఉన్నవారికి, ప్రాణ సంకటమే. వాహనం నడిపేవాడు ఒక్కడు అజాగ్రత్తగా ఉంటే ఎన్నో ప్రాణాలకు మృత్యువు పొంచి ఉన్నట్టే. మరెందరికో గర్భశోకం గుమ్మం దాకా వచ్చినట్టే.వాహన వేగానికి మద్యం మత్తు తోడైనా, నిద్రలేమి జత కలిసినా, నిర్లక్ష్యం పేరుకుపోయినా.. మృత్యు తిష్ట వేసినట్లే! జాతీయ రహదారులపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గువ్వల చెరువు ఘాట్, నందలూరు, ఊటుకూరు, బాకరాపేట, కడప తిరుపతి జాతీయ రహదారిపై ఇటీవల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

**స్వీయ నియంత్రణే ప్రత్యామ్నాయం:** రోడ్డు ప్రమాదాలు తగ్గాలన్నా.. మరణాల రేటు కుదించాలన్నా వేగా నియంత్రించుకోవడం మినహా మరో ప్రత్యామ్నయం లేదు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న.. వాహనదారుడు స్వీయ నియంత్రణ అవసరం.ఇది ఒకరు చెబితే వచ్చేది కాదు. ప్రాణాలతో చలగాటం ఎప్పటికీ ప్రమాదకరమే.దుర్ఘటన జరిగిపోయిన తర్వాత బాధపడితే లాభం లేదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గుర్తుంచుకోవాలి.ఒక చిన్న తప్పు పెను ప్రమాదానికి దారితీస్తుంది.

**మృతుల్లో యువకులే ఎక్కువ:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం మితిమీరిన వేగం అని చెబుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో సగం మంది యువకులే ఉండడం గమనార్హం.వీరి మరణాలు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుచుతోంది.

**సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు:** జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రవాణా శాఖ, పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడం లేదని ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లైసెన్స్, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై, త్రిబుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనదారులపై ఫైన్‌లు వేస్తున్నారే తప్ప ప్రమాదం జరిగే ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టడం లేదనే అపవాదను మూట కట్టుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గుతాయని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.